**జాతీయ ట్రస్టు - మానసిక వైకల్యం మరియు పలు రకాల వైకల్యాల చట్టము, 1999 క్రింద ఏర్పాటు చేయబడిన స్థానిక స్థాయి కమిటీలకు సంబంధించిన సమాచారము యొక్క ప్రదర్శన**

**1) చట్టము (మానసిక వైకల్యాల చట్టము) యొక్క అమలు క్రింద సదుపాయాల గురించి ఆవశ్యక వివరాలు -**

"జాతీయ ట్రస్టు యొక్క ప్రాథమిక ఉద్దేశ్యాలు ఇవి:-

a) వైకల్యముతో ఉన్న వ్యక్తులు సాధ్యమైనంత వరకు స్వతంత్రంగా మరియు పూర్తిగా తాము చెందినట్టి కమ్యూనిటీకి దగ్గరగా జీవించేలా వారికి వీలు కలిగించుట మరియు సాధికారపరచుట;

b) వైకల్యముతో ఉన్న వ్యక్తులు తమ స్వంత కుటుంబాలతో కలిసి జీవించుటకై మద్దతు ఇవ్వడానికి సదుపాయాలను బలోపేతం చేయుట;

c) వైకల్యముతో ఉన్న వ్యక్తుల కుటుంబములో సంక్షోభ సమయాల సందర్భంగా అవసర ఆధారిత సేవలను అందించుటకు గాను రిజిస్టర్ చేసుకున్న సంస్థకు మద్దతును పొడిగించుట;

d) కుటుంబ మద్దతు లేని వైకల్యముతో ఉన్న వ్యక్తుల యొక్క సమస్యలతో వ్యవహరించుట;

e) తల్లిదండ్రులు లేదా సంరక్షకుల యొక్క మరణం సంభవించిన సందర్భములో వైకల్యముతో ఉన్న వ్యక్తుల సంరక్షణ మరియు రక్షణ పొడిగింపు చర్యలను పెంపొందించుట;

f) అట్టి రక్షణ అవసరమై ఉన్న వైకల్యముతో ఉన్న వ్యక్తుల కొరకు సంరక్షకులు మరియు ధర్మకర్తల నియామకపు విధానాన్ని అభివృద్ధి పరచుట;

g) వైకల్యముతో ఉన్న వ్యక్తులకు సమానావకాశాల అవగాహన కల్పించుట, హక్కులను పరిరక్షించుట మరియు పూర్తిగా పాల్గొనేలా చేయుట; మరియు

h) పైన కనబరచిన ఉద్దేశ్యమునకు సముచితమని తోచిన మరేదైనా ఇతర చర్యను చేయుట.

2) వైకల్యము/వైకల్యాలతో ఉన్న వ్యక్తుల బ్యాంక్ ఖాతాలు తెరవడానికి/ ఆపరేట్ చేయడానికి గాను, మానసిక ఆరోగ్య చట్టము క్రింద జిల్లా న్యాయస్థానముచే గానీ లేదా ఆటిజం, మెదడు పక్షవాతము, మానసిక వైకల్యము మరియు పలు రకాల వైకల్యాలతో ఉన్న వ్యక్తుల సంక్షేమం కోసం జాతీయ ట్రస్టు చట్టము, 1999 క్రింద స్థానిక స్థాయి కమిటీలచే గానీ జారీ చేయబడిన చట్టబద్ధమైన సంరక్షకత్వ ధృవీకరణ పత్రము స్వీకారయోగ్యంగా ఉంటుంది.

3) స్థానిక స్థాయి కమిటీల వివరాలు బ్రాంచ్ నోటీస్ ఫోల్డర్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఏదైనా సహాయత కొరకు దయచేసి మా సర్వీస్ డెలివరీ అంబాసిడర్ గారిని సంప్రదించండి.

ధన్యవాదాలు

ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

శాఖా నిర్వహణాధికారి